

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 6 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## 44మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్05(మనం న్యూస్):** కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన 44మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, తహసిల్దార్ జక్కుల శ్రీనివాస్‌లు, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి



**సూర్యాపేట సెప్టెంబర్ 05 మనం ప్రతినిధి:** మహిళా సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా క లెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇండ్ల స్థలాల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఒక విజ న్‌లా పనిచేస్తుందని, సర్కార్ అందించే పథకాలు దాదాపు అన్ని మహిళా పథకాలేనని తెలిపారు. రోడ్లు, సైడ్‌కాలువ, త్రాగునీరు మరెన్నో పథకాలను చేపట్టి మౌళిక వసతులు అందించామని తెలిపారు. పట్టాల ద్వారా లబ్ధిదారులు శాశ్వత హక్కు కల్పించామని, రెండో విడుతలో మరో 40మందికి పట్టాలు త్వరలో అందించనున్నట్లు స్పష్టం చేశారు. గత పాలకుల వలన పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, పేదలకు ఇచ్చిన ఇండ్లకు బ్యాంకు బకాయి రూ. 4వేల కోట్లు ప్రభుత్వమే చెల్లించి పేదలకు రుణాల విముక్తి కల్పించామని, ముమ్మాటికి పేదల పెన్నిది సిఎం కేసిఆరే అని గుర్తు చేశారు. 20 సంవత్సరాల చిరకాల పేదల స్వప్నాన్ని నిజం చేశానని ఆనందం వ్యక్తం చేశారు. సూర్యాపేట మండలానికి చెందిన 95, చివ్వేంల మండలానికి 2 మొత్తం 97 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఎమ్మార్వో శ్యామ్ సుందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కమల చంద్రునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## సమజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడు: మంత్రి



**సూర్యాపేట సెప్టెంబర్ 05 మనం ప్రతినిధి:** సమజాన్ని తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు మార్గదర్శిలా ముందుకు నడిపే వృత్తే ఉపాధ్యాయ వృత్తి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం గురుపూజోత్సవంలో భాగంగా నూతన కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గోని మంత్రి మాట్లాడుతూ..... విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం పెనుమార్పులను చేపట్టిందని, దేశంలోనే విద్యారంగ ప్రక్షళన సిఎం కేసిఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. భారతీయ తాంత్రిక ధృక్పదానికి ప్రపంచ దేశాలకు అందించిన వ్యక్తి సర్వేపల్లి రాథకృష్ణ అని కొనియాడారు. ప్రపంచానికి రాష్ట్రపతికంటే ఎక్కువగా తత్వవేత్తగానే ఆయన ప్రపంచానికి పరిచయమన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలను కార్పోరేట్ విద్యన ందించాలనే లక్ష్యంతో సిఎం కేసిఆర్ ఎన్నో గురుకులాలను నేల కొల్పి దేశాన్ని రోల్ మోడల్‌గా నిలిచారని తెలిపారు. గురుకులాలను ప్రతి సంవత్సరం పెంచుతూ పోతున్నారని, ఒక్కోక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1.25 లక్షలు ఖర్చు చేస్తుందని అన్నారు. విద్యరంగంలో ముఖ్యమంత్రి గురుకులాలను తీసుకువచ్చి కొత్త చరిత్రను సృష్టించారని, ప్రైవేటు బాట వీడి ప్రభుత్వ గురుకులాల్లో ఎంతో విద్యార్థులు చేరుతున్నారంటే వీటిని ఏస్థాయిలో అభివృద్ధి పరిచారో అర్థం చేసుకోవచ్చునని పేర్కోన్నారు. సమఖ్య రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో విద్యరంగం మూడు పూవ్వులు ఆరుకాయాలుగా వర్థిల్లితుందని దీనిలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేదని కొనియాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభకనబరిచి ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను అందించి సన్మానించారు. అంతకు ముందు డా. సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జాదీపిక, వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డీఈఓ ఆశోక్, పిఈటీ మల్లేశం తదితరులు పాల్గోన్నారు.

## వట్టె జానయ్యకు బిఎస్పీ అండగా ఉంటుంది: ఆర్ఎస్ ప్రవీణ్



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 05 మనం న్యూస్:** డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌కు బిఎస్పీ(బహుజన్‌సమాజ్‌వాది పార్టీ) అండగా ఉంటుందని రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రం గాంధీనగర్‌లోని వట్టె జానయ్య యాదవ్ నివాసానికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...... మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే భయం పట్టుకుందని అందుకే జానయ్య యాదవ్‌పై అక్రమంగా కేసులు బనాయించి భయందోళను గురి చేస్తున్నారని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో మంత్రికి అనుచరుడుగా ఉన్న జానయ్య అవినీతి అక్రమాలు తాను వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తానని చెప్పడంతో ఒక బీసీకి చెందిన వ్యక్తిని ఎదగనీయకుండా చేసేందుకే ఈ కేసులని అన్నారు. అక్రమాలు, అవీనితి చేసేదంతా మంత్రేనని, కాందీశీకులకు చెందిన వందల ఎకరాల భూమిని కాజేయాలని చూస్తే అది గమనించిన కలెక్టర్‌ను రాత్రికిరాత్రే ఆ ప్రాంతంనుండి బదీలి చేయించారని అన్నారు. మంత్రికి ఎదురుతిరిగే సరికి అది సహించలేక బాధితుల చేత కేసులు బనాయిస్తున్నాడని, 9 ఏండ్లుగా అక్రమాలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్పీ వట్టె జానయ్యకు ఎల్లప్పుడు అండగా

## విద్యార్థులకు జ్ఞానం ఇవ్వాలనే గురువుల తపన చాలా గొప్పది

**– ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**భువనగిరి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** విద్యార్థులకు జ్ఞానం ఇవ్వాలనే గురువుల తపన టచాలా గొప్పదని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి పుడతారు పోతారు, కానీ మనిషికి గుర్తింపు గురువే అన్నారు. మన దేశం నుండి చంద్రయాన్ గొప్ప ప్రయోగాన్ని సాధించడం జరిగిందని, దీని వెనుక గురువులు అందించిన విజ్ఞానం ఉందని, ఎవరు ఏ స్థాయిలో ఉన్నా గురువే కారణమని అన్నారు. గురువు అసూయపడరని, ఎంత ఎదిగితే అంత సంతోషపడతారని, ఈ ప్రపంచానికి భవిష్యత్ ఇచ్చేది గురువే అని, అక్షరం మీ నుండే నేర్చుకున్నామన్నారు. గ్రామాలలో తల్లిదండ్రులు కేవలం గురువులను నమ్ముకునే తమ పిల్లలను పాఠశాలలకు పంపుతారని, మీకు అనేక ఛాలెంజీలు ఉన్నాయని, అయినా విద్యార్థులకు జ్ఞానం ఇవ్వాలనే మీ తపన గొప్పదని, మట్టిలోని మాణిక్యాలను రత్నాలుగా మార్చే శక్తి గురువుకు ఉందని, చెడు అలవాట్లు ఉన్న విద్యార్థుల పట్ల సామాజిక బాధ్యతగా వారికి సంస్కరించాలని, మీరు చిన్నప్పటి నుండే దేశభక్తి నూరిపోస్తారని అన్నారు. తెలంగాణ సాధనలో పాల్గొన్న విధంగానే తెలంగాణ ప్రగతిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని కోరారు. మీరు ఇల్లిల్లు తిరిగి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిస్తున్నారని, ఇది గొప్ప విషయమని అన్నారు. మన ముఖ్యమంతి కరోనా కష్టకాలంలో ఏ ఒక్క పథకాన్ని కూడా రద్దుచేయకుండా ఇంకా ఎక్కువ పథకాలను వర్తింపచేశారని, ఈ మధ్యనే 11 వేల 500 కోట్ల రూపాయలు చెల్లించి విద్యుత్ అంతరాయం కలగకుండా అదుకున్నారని, బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న శిల్పి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో రిజల్ట్స్, ఎన్రోల్మెంట్, వినూత్న రీతిలో విద్యా బోధనతో మంచి ఫలితాలు సాధించడం వంటి అనేక పరిమాణాలను దృష్టిలో ఉంచుకుని 31 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈరోజు సన్మానించుకుంటున్నామని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, పాఠశాలల్లో పారిశుధ్య 2లో...

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 5, మనం న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ మండలంలోని 9మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎండీ. అబ్దుల్ లతీఫ్, ఎండీ. జానీబేగం, ఎం. రేణుక, ఎం. వెంకటరమణ, బి. నాగేశ్వర్‌రావు, కే. పురుషోత్తంరావు, పుతిలిబేగం, ఏ. రాజశేఖర్ రెడ్డిలు సూర్యపేటలోని కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, డీఈవో అశోక్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,



జ్ఞాపికలను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన వారిని మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, ఎంఎన్‌ఏ బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, ఎంఆర్సి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు జ్ఞానం ఇవ్వాలనే గురువుల తపన చాలా గొప్పది

(మొదటిపేజీ తరువాయి)

పనులు పక్కాగా అమలు చేయాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలని, రీడింగ్ కార్నర్స్ తప్పనిసరిగా వినియోగించాలని, సబ్జెక్టు బుక్స్ విద్యార్థులతో చదివించాలని, లైబ్రరీ పీరియడ్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు చదవడం పట్ల అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీ పెరిగినందున విద్యార్థులకు ఇంకా మెరుగైన రీతిలో బోధన చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 31 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి సైదమ్మ కూమారుని మృతికి మంత్రి సంతాపం

**పెన్‌పహాడ్ సెప్టెంబ ర్ 05 మనం న్యూస్:** మండల పరిధిలోని పోట్లపహాడ్ గ్రామ ఎంపిటిసి సైదమ్మ కూమారుడు విక్రం సోమవారం రాత్రి మృతి చెందడంతో మంగళవారం విషయం తెలుసుకున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హుటాహుటిన గ్రామానికి చేరుకుని విక్రమ్ మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దంపతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఓదార్చారు. ఈ సంతాపం తెలిపినవారిలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, జడ్పిటిసి మామిడి అనిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దొంగరి యుగేంధర్, జానకిరాంరెడ్డి, సర్పంచ్ రామినేని కృష్ణయ్య, రేవతి, నాగరాజు, శ్రీనివాస్, శోభన్, తదితరులు ఉన్నారు.

# వట్టె జానయ్యకు బిఎస్పీ అండగా ఉంటుంది: ఆర్‌ఎస్ ప్రవీణ్

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని తెలిపారు. పోలీసులను తాను కోరేది ఒక్కటేనని అక్రమార్కులకు వత్తాసు పలుకకుండా మానవత్వంతో ప్రవర్తించాలే కాని సిగ్గుతో తలదించుకునేలా ఉండకూడదని అన్నారు. గాంధీనగర్ కాశ్మీర్‌లో ఉందా అని ప్రశ్నించారు. తాము జానయ్యకుటుంబానికి భరోసా ఇచ్చేందుకు వస్తుంటే పలు చోట్ల తమను అడ్డుకునే ప్రయత్నాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డీ నేటర్ వెంకటేష్ చౌహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షుడు బుడిగే మల్లేష్ యాదవ్, అభ్యందర్, దయాకర్, బీమయ్య తదితరులు పాల్గోన్నారు.

# చెరువులో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సూర్యాపేట సెప్టెంబర్ 05 మనం ప్రతినిధి:** సూర్యాపేట పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దల చెరువులో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు పట్టణ ఎస్సై సైదులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూమారు 60 ఏండ్ల వయస్సు ఉన్న వృద్ధుడి మృతదేహం చెరువులో పడడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని వెలికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు పట్టణ సిఐకి చరవాణి 8712686005, 8712582352 సంఖ్యలను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పేర్కోన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య అన్నధానం



**తిరుమలగిరి సెప్టెంబర్ 05 మనం న్యూస్:** పట్టణంలోని 7వ వార్డు బుడిగ జ ంగాల కాలనీలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, డా. సురేష్ యాదవ్, వెంకట్‌రెడ్డి, రామచందర్‌గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# స్వాతంత్ర సమరయోదుల ఇండ్ల నుండి మట్టి సేకరణ




**తిరుమలగిరి, సెప్టెంబర్05(మనం న్యూస్):** అజాదిక అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలోని స్వాతంత్ర సమరయోధుల జవాన్ల ఇండ్ల నుండి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంఛార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆదేశాల మేరకు గ్రామంలో తిరిగి స్వాతంత్ర సమరయోధులు ఆర్మీ జవాన్ల ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరిస్తున్నమని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు వెలిగేటి గోపాల్ (96) రిటైర్డ్ ఆర్మీ జవాన్ సంకేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, పెండెం ఆంజనేయులు ఇళ్ల నుండి మట్టిని సేకరించిమని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటి అధ్యక్షుడు హనుమంతుయాదవ్, జిల్లా నాయకులు యాదగిరి, దిన్‌దయాల్, నాగు, వెంకన్న, కొండ సోమయ్య, సుబాష్‌రెడ్డి, సోమిరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై ప్రజలకు అవగాహన



**గరిడేపల్లి, సెప్టెంబర్5, మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైదరాబాద్‌కు చెందిన బియస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినీలు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో గ్రామీణ మహిళలకు పోషకాహార లోపల వలన కలిగే వ్యాధులు, అలాంటి వ్యాధుల పోరాడటానికి తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై శాస్త్రవేత్త సుగంధి పోషకాహారాలు, వాటి ప్రాముఖ్యత గురించి గ్రామప్రజలు వారి మాటలలో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, విద్యార్థులు శ్వేత, స్నేహ, అక్షిత, సిందుజ, హర్షిత, మధుమిత, రజిత, నాజ్నీన్, పుష్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్ళీ అధికారం బీఆర్ఎస్ దే

## – అభివృద్దిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

## – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**గరిడేపల్లి,సెప్టెంబర్5,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన 40మంది వివిధ పార్టీల నుండి మాజీ చేపల సంఘం సోసైటి మాజీ చైర్మన్ తిరుపతయ్య, నాగేశ్వర్‌రావు కృష్ణకుమారి, పుల్లయ్యఅన సూర్య, మహేస్‌శిరీషా, మహేందర్‌మమత, గోపిశిరీషా, నాగయ్యవీరమ్మ, రామయ్య అక్కమ్మ, వెంకయ్య, సైదులు, నర్సమ్మ, పుష్ప, హుస్సేన్, మహబూబ్, మెగలాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పోషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**హుజూర్‌నగర్/గరిడేపల్లి,సెప్టెంబర్ 5,మనంన్యూస్:** డా॥ సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులందరిని వేదికపై ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రుల తర్వాత దైవం కంటే ముందు స్థానం గురువుకే ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఉన్న సెయిట్ జోసప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ అనుషా, ఉపాధ్యాయులు ఫాధర్ జోనేష్, జోసప్, సిస్టర్స్ జై మోల్, సుజిత, ఉపాధ్యాయులు అరుణ, వీరస్వామి, జ్యోతి, ఉపేంద్రచారి, కిరణ్, జరిన, ఝాన్సీ, మౌనిక, స్వాతి, మమత, లక్ష్మీ, గురుస్వామి, నాగరాజులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న నిరుపేద కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న భిక్షపతికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చికిత్స నిమిత్తం 42,500 రు.ల ఆర్థిక సహకారం అందించారు. ఆత్మకూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గె భిక్షపతి వృత్తి రిత్యా డ్రైవర్, పని చేస్తేనే పట్టెడు అన్నం. దురదృష్ట వశాత్తూ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సహకారం ద్వారా సేకరించిన 42,500 రు.ల మొత్తం నగదు డబ్బులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కందడి అనంత రెడ్డి, పోతగాని మల్లేశం, నోముల వెంకట్ రెడ్డి, పంజాల నర్సయ్య , మురారిశెట్టి మల్లేశం,ఎద్దు వెంకటేశ్వర్లు,పాశం అనంత రెడ్డి, కోరే మల్లేశం, బొంత అంజయ్య, యెలగందుల శ్రీను, మొల్గూరి సత్యనారాయణ, శిగ వీరస్వామి, దంతూరి సత్తయ్య,బండ నర్సయ్య, లోడి మదు, చిత్తర్ల అనిల్,చెరుకు మదు, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి,యాస మురళి, లోడి మహేష్, పైళ్ళ మహేష్, చేపూరి సాయి సోమేశ్వర్, దిగోజు భరత్, యెలగందుల పవన్, పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, సెప్టెంబర్05(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటిలోని వివిధ వార్డులలో రూ. 7కోట్ల 85లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 7వ వార్డులో రూ. 1కోటితో డ్రైనేజీ నిర్మాణం పనులకు మార్కెట్ యార్డులో రూ. 2కోట్ల వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ భవన నిర్మాణ పనులకు 9వ వార్డులో రూ. 1కోటితో స్లాబ్ కల్వర్టు నిర్మాణం పనులు, 10వ వార్డులో రూ. 15లక్షలతో ముదిరాజ్ సంఘం కమ్యూనిటి హాల్ నిర్మాణం పనులకు 1వ వార్డు ఈదులపర్రి తండా పరిధిలోని సూర్యాపేట -జనగాం రహదారిపై రూ. 25లక్షలతో మున్సిపాలిటి పద్మాశాలి సంఘం హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, వైస్ ఛైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమ్మరుగొమ్ముల స్నేహలత, జడ్పీటీసీ దూపటి అంజలి, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, కౌన్సలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పేదలకు వరం




**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్05(మనం న్యూస్):** సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పేదలకు వరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల సుక్కమ్మ ఇటీవల ఆనారోగ్యంకు గురికావడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం రూ. 48000/- చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకన్న, నిమ్మల యాదయ్య, కుంభం నాగరాజు, నర్సింగ వెంకన్న, లొడంగి నాగరాజు, యాగానందం, చింతల సురేష్, గోగుల రాంమ్మూర్తి, సోమయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటుహక్కు



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 05 మనం న్యూస్:** ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంతఅవసర మో ఆ ప్రజాప్రతిని, దిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి చెందాలి, సమజం పురోగతి సాధించి మనం బాగుపడాలనే తాపత్రయం ఉండట మేకాదు, ఓటు ముఖ్యమే అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటును వేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామిడి రేవతి, బిఆర్ఎస్ నాయకులు దొంగరి యుగేంధర్, అంజయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, కృష్ణరెడ్డి, జగన్, ప్రణయ్ తదితరులు పాల్గోన్నారు.

# నల్గొండలో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి

**– ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్గొండ –సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ):** నల్గొండలో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తామని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జి ఎల్ గార్డెన్ లో కేసీఆర్ ఆటోనగర్ సాధన సమితి ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆటో మెకానికులు,కార్ మెకానికులు, ట్రాక్టర్ మెకానికులు, బస్సు మెకానిక్లు ఉన్నారని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం బి ఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. డ్రైవర్లు మెకానిక్లు చాలా కష్టపడి పని చేస్తూ ఉంటారని అన్నారు. వారి సమస్యలపై తమకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేని ఆటోనగర్ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్లు పూజిత శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, కెసిఆర్ ఆటోనగర్ సాధన సమితి సభ్యులు వెంకటేశ్వరరావు, ఎండి ఘని,షేక్ హుస్సేన్, మారుతి నాగేశ్వరరావు, రెడ్డి, మునీర్, కిషన్, వెంకటరెడ్డి,ఎండీ పాషా,వాసు, మదర్ హుస్సేన్, సైదిరెడ్డి, రఫీ,ప్రభాకర్, రాము, చాంద్ భాయ్, ఇక్బాల్, శంకర్, జగదీశ్వర్ రెడ్డి, సైదులు, యాకూబ్, సయ్యద్, ఎండి నజీర్, తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాలుగా అభివృద్ధి

- నియోజకవర్గంలో 7500 మందికి 35 కోట్లు సహాయనిధి పంపిణీ
- 20 ఏళ్లుగా ఉన్న వ్యక్తి వెయ్యి మందికి కూడా సహనిది ఇవ్వలేదు
- అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి




**నలగొండ సెప్టెంబర్ 5 ( మనం ప్రతి నిది ):** కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని రంగాలుగా రాష్ట్ర అభివృద్ధితోపాటు నల్లగొండ అని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న ఒక వెయ్యి మంది కూడా సీఎం సహా నిధి అందియలేకపోయాడని నాలుగున్నర సంవత్సరంలోనే 7500 మందికి 35 కోట్ల సహాయనిధి అందించడం జరిగిందని అన్నారు. ఇంకా మిగిలిన 10 వందల మందికి త్వరలోనే అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే భయపడేదని కెసిఆర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్నాయని ప్రైవేట్ హాస్పిటల్ లో పోయి డబ్బు ఖర్చు పెట్టుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 125 టెస్టులతో అబ్బు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలకు 800 డెలివరీ కేసులు చేస్తున్నారని పాప పుట్టినప్పటి నుండి కెసిఆర్ కిట్టు ద్వారా 13 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ఆడపిల్ల పుడితే వడ్ల గింజ వేసి సంపేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితి జరగకుండా కేసీఆర్ కెసిఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళ, బోధకాలు, గ గీత కార్మికులకు ఆసరా పింఛన్ ద్వారా రెండు వేల రూపాయలు రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. కెసిఆర్ పేదలకు కడుపు నింపుతుంటే కాంగ్రెస్ బిజెపి లు కడుపు కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల, మోటార్లకు మీటర్లు అంటున్నారని అలాంటి వారిని నమ్మకుండా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ్, డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, అయితే గాని యాదయ్య గౌడ్, బకరం వెంకన్న, కౌన్సిలర్లు పూజిత శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు,జమాల్ ఖాద్రి, అధికార ప్రతినిధి సందినేని జనార్ధన్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం

**– గురుపుజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ,సెప్టెంబర్ 05మనం న్యూస్:** తల్లిదండ్రులు జన్మనిస్తే,గురువులు జీవితాన్నిస్తారని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని సిసి రెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ,చింత చంద్రారెడ్డి దంపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో గురువులపాత్ర ఉన్నతమైనదని గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని సూచించారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని,సన్మార్గంలో నడిపించే ప్రతిఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు,ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సంక్షేమానికి,అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేస్తున్నదని ఆయన తెలిపారు. గురుకుల విద్యలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని,నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఉందని తెలిపారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుల్లోనూ,క్రీడల్లోనూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని ఆయన అన్నారు. విద్యారంగ ప్రగతి పట్ల తెలంగాణ ప్రభుత్వానికున్న అంకితభావానికి,చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సి డబ్ల్యూ సి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు..



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 5.** ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేంద్ర జల మంత్రిత్వ శాఖ ,నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, సి డబ్ల్యూ సి ,ఇరిగేషన్ మరియు కాడ్ సంయుక్తముగా నాగార్జునసాగర్ లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. నీటి పరిరక్షణ దాని ఆవశ్యకత మొదలగు అంశాలపై విద్యార్థులలో ,ప్రజలలో అవగాహన పెంచడానికి చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాడు నాగార్జునసాగర్ లోని విజయ విహార్ సమావేశ మందిరంలో ఇదే విషయంలో సెమినార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ ఆర్ తంగమని కృష్ణా గోదావరి బేషన్ ఆఫీసర్ రమేష్ కుమార్ కృష్ణానది కోఆర్డినేషన్ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ బైరి లోయర్ కృష్ణ డివిజన్ హైదరాబాద్ ప్రసాద్, డైరెక్టర్ రమేష్ కుమార్, సాగర్ డ్యాం ఎస్ ఇ నాగేశ్వరరావు, ఎన్ఎస్ డ్యామ్ డి ఈ పరమేష్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ , ఈ ఈ లు డి ఎస్ ప్రసాద్, కార్తీక్, సిడబ్ల్యుసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**నిడమనూరు– సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల నిడమనూరు నందు మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపల్ అరుణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితం పాఠశాల నుండే ప్రారంభమవుతుందని పాఠశాలలో కష్టపడి చదువుకోవాలని ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు తమ విద్యార్థులు అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలలో ఉన్నప్పుడు మా వాడు అని చెప్పుకుంటారు ఉపాధ్యాయుడికి అంతకుమించిన ఆస్తి మరేమి ఉండదని అన్నారు విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోదించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న టి పి సి సి చలమల్ల కృష్ణారెడ్డి.



**మునుగోడు సెప్టెంబర్ 05(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి చల్లమల్ల కృష్ణారెడ్డి క్యాంప్ ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి స్థానిక పి ఆర్ అర్ గార్డెన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల కు వినతిపత్రం అందజేశారు. వివిధ పార్టీల నుండి జాయిన్ అయినా సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, చౌటుప్పల్ మండలం అధ్యక్షుడు బోయ దేవేందర్, పాల్వ చెన్నారెడ్డి, యూత్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, దినేష్, పాలకూరి మహేష్, మేక ప్రదీప్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకతతో రాష్ట్ర ప్రభుత్వం ధరణి ప్రవేశపెట్టింది

**– అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**

**భువనగిరి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** పూర్తి పారదర్శకతతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి ప్రవేశపెట్టిందని జిల్లా రెవిన్యూ ఆడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు తెలిపారు. మంగళవారం నాడు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ , హర్యానా, ఛత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 39 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత దర్శన్ కార్యక్రమంలో జిల్లాల సందర్శనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించింది. అనంతరం సమావేశ మందిరంలో వారికి అడిషనల్ రెవిన్యూ కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి, రైతుబంధు, రైతుబీమా, మీ సేవా కేంద్రాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ధరణి సేవలను వివరిస్తూ ధరణి రాకముందు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్స్ జరిగేవని, తరువాత మ్యుటేషన్స్ కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఆ కష్టాలు తొలగిస్తూ తహాశీలుదారులనే సబ్ రిజిస్ట్రార్లుగా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకే చోట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పనులను, డిజిటల్ పాస్ బుక్ అందించడం జరుగుతున్నదని, తద్వారా సమయభారం తగ్గుతుందని, రైతులు కోరుకున్న సవయంలో కోరుకున్న రోజును వారే నిర్దేశించుకొని అదే రోజు ధరణి ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చునని తెలిపారు. దీర్ఘకాలిక భూసమస్యలకు పరిష్కారం కోసం, పూర్తి పారదర్శకతతో క్రయ విక్రయాలు జరిగేలా ధరణి రూపొందించబడిందని, గతంలో జరిగిన తప్పులకు సవరణ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మాడ్యూల్స్ ధరణిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు.



తద్వారా రైతుబీమా, రైతు బంధు పథకాలకు దరఖాస్తు చేసుకునేలా సులభతరం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయం కోసం పెట్టుబడి సహాయం కొరకు నగదు రూపంలో అందించి రైతుకు ఆర్థిక మనో ధైర్యం కలిగించేందుకు రైతుబంధు పథకం ప్రవేశపెట్టిందని, ఇప్పటి వరకు వానాకాలం, యాసంగికి ఎకరానికి 10 వేలు చొప్పున 11 దఫాలుగా రైతాంగానికి 2 వేల 802 కోట్ల 56 లక్షల రూపాయలు 2 లక్షల 66 వేల 881 మంది రైతులకు వారి బ్యాంక్ అకౌంట్లలో నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు మరణిస్తే అతని కుటుంబానికి మనోధైర్యం కలిగిస్తూ 5 లక్షల రూపాయలు వారి నామినీ ఎకౌంట్లలో పది రోజులలోపు జమచేయడం జరుగుతుందని, సంబంధిత బీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. దీని కోసం 19 సం ల నుండి 59 సం.ల వరకు వయస్సు వారు అర్హులని, ఒక గుంట భూమి కలిగినా ఆ రైతు కుటుంబం అరులని తెలిపారు. ఇప్పటి వరకు 3002 మంది రైతు కుటుంబాలకు 150 కోట్ల పది లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా, సులభంగా, వేగంగా ప్రజలకు కావలసిన అన్ని ప్రభుత్వ విభాగాల సేవలను ఒకే వేదిక ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు, తిరిగి మంజూరు అయిన ధృవీకరణ పత్రాలను ప్రజలకు సకాలంలో సత్వరంగా అందించేందుకు మీసేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తద్వారా నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 71 మీ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో, అంతే కాకుండా మేజర్ గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు కుల, ఆదాయ, ఉద్యోగ, సదరన్, ఆధార్, సంక్షేమ పథకాలు తదితర శాఖల అనుసంధానంతో విస్తృత సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఫ్యాకల్టీ అధికారి వినోద్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు. కేంద్ర బృందం అంతకుముందు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని రావడం జరిగింది.

## కృష్ణాష్టమికి ముస్తాబవుతున్న గోపాలస్వామి దేవాలయం



**చింతపల్లి సెప్టెంబర్ 5(మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు దేవాలయం అంగరంగ వైభవంగా ముస్తాబు అవుతుంది. ఈ మేరకు గోపాల స్వామి దేవాలయంలో వివిధ రకాల రంగులతో సుందర మనోహరంగా దేవాలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. అతి పురాతనమైన దేవాలయం కాకతీయుల కాలంలో దేవాలయం నాడి నుండి నేటి వరకు దేవాలయంలో అత్యంత వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ సంవత్సరం దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కాశగోని యాదయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించేందుకు పూనుకున్నారు. ఏడవ తేదీ రోజు మూలమూర్తులకు పంచామృత అభిషేకము, స్వస్తి పుణ్యా వచనము, అఖండ దీపారాధన దీక్షాబంధన, ప్రత్యేక పూజలు వైష్ణవ ఆచార సంప్రదాయ ప్రకారం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. దీంతోపాటు 8న శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఉత్సవమూర్తులను పల్లకి సేవలో గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించేందుకు తగిన సౌకర్యాలు పూర్తి చేశారు. విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధం అయ్యారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 5 మనం న్యూస్) :**నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల ప్రిన్సిపల్ రజనీకాంత్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ చదువుకున్న కళాశాలలోనే నేను కూడా చదువుకోవడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ టీచర్ల అందరికీ ఆదర్శనీయులని,మహోన్నతుడని ప్రశంసించారు. రాధాకృష్ణ సేవలు అందించిన కళాశాలలో తాను చదువుకున్నందుకు గర్వపడుతున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర చారి మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః అని త్రిమూర్తుల రూపమే గురువు అని అన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ రాధాకృష్ణ మహోన్నత వ్యక్తిత్వాన్ని కొనియాడి ఆయన అడుగుజాడలలో మనందరం నడిచి విజయ శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ బందు పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మనం మోత్కూర్ :** తెలంగాణ ప్రభుత్వం మైనా రిటీల సంక్షేమం కోసం ప్రత్యే కంగా ప్రవేశపెట్టిన మైనారిటీ బంధు పథకం ద్వారా మోత్కూర్ మండలంలోని 5 మంది ముస్లిం సోదర సోదరీమణులకు మంజూరైన మైనారిటీ బంధు చెక్కులను తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ మాట్లాడుతూ మైనార్టీ సోదర సోదరీమణులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు దత్తప్పగూడెం ఎంపిటిసి లక్ష్మణ్ చారి ఆయాజ్ పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో దున్నపోతు మృతి



**మునుగోడు, సెప్టెంబర్ 05**

**(మనం న్యూస్) :** మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో కొనురెడ్డి గణేశ్ దున్న పోతు తన వ్యవసాయ పొలంలో గడ్డిమేస్తుండగా ప్రమాదవశాత్తూ కరెంటు తీగలు తగిలి మంగళవారం అక్కడికక్కడే మరణించింది. నష్టపోయిన రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరార్.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్:** మండల కేంద్రానికి చెందిన రాపోలు సక్కుబాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది. దీంతో ప్రముఖ రియల్టర్ కాసుల ఆంజనేయులు గౌడ్ బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉండింటి శ్రీధర్, పలుగుల అనిల్, కసగోని భాస్కర్, పోతురాజు శ్రీను, భరత్, రాకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గేపల్లి గ్రామ రైతులకు శుభవార్త

**త్రిపురారం, సెప్టెంబర్ 5 మనం న్యూస్:** చార్జింగ్ పంపులు దుగ్గేపల్లి గ్రామ రైతులకి అందుబాటులో ఉన్నాయి. నేనున్నానంటూ ముందుకు వస్తున్న మేకల వెంకటేశ్ త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామ రైతులకు శుభవార్త మన మేకల శ్యాంసుందర్ కుమారుడు వెంకట్ మన ఊరి రైతుల సౌకర్యార్థం ఛార్జింగ్ డబుల్ బ్యాటరీ గల పంపులు రెండు తీసుకురావడం జరిగింది.కావాల్సిన వారు అవసరం ఉన్నపుడు ఫ్రీ గా వినియోగించుకొని తిరిగి ఇవ్వగలరు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ లింగారెడ్డి,



మేకల వెంకటయ్య, మల్లేష్, అంజయ్య, నరేష్, మధు, నాగేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి మహిళ మృతి

**వేములపల్లి సెప్టెంబర్ 5( మనం న్యూస్ ):** మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళపాత భవనంలో మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొల్కపట్నం గ్రామానికి చెందిన నిమ్మల వెంకటమ్మ (50) గత కొద్ది రోజులుగా మతిస్థిమితం సరిగా లేక తిరుగుతుండన్నారు. గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకి వెళ్ళిన వెంకటమ్మ గ్రామంలోని పాత భవనంలోకి వెళ్లి మృతి చెందింది. స్థానికులు ఎవరు గమనించకపోవడంతో మంగళవారం ఉదయం దుర్వాసన రావడంతో సమీపంలో నివసిస్తున్న వారు ఆ భవనంలోకి వెళ్లి చూడగా గుర్తు పట్టని విధంగా మృతదేహం కుళ్లిపోయి ఉందన్నారు. వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించడంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, గ్రామస్తులు వెంకటమ్మ బంధువులు ఆమె ధరించిన చీరను బట్టి మృతదేహం నిమ్మల వెంకటమ్మదిగా గుర్తించారు.దీంతో గ్రామస్తులు వెంకటమ్మ కుమారునికి సమాచారం అందించగా



అతను సైతం మృతదేహం తన తల్లిదిగా గుర్తించాడు. తన తల్లి మృతి పట్ల తనకు ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదు చేయకపోవడంతో మృతదేహాన్ని వేములపల్లి ఎస్సై దాచేపల్లి విజయ్ కుమార్ వారికుటుంబ సభ్యులకు అప్పగించారు.

# మన ఎదుగుదలకు దోహదం చేసేదే విద్య..

-విద్య లేని జీవితం ప్రకాశవంతమైనది కాదు
-అన్ని రకాల వృత్తులను తయారు చేసేది విద్య
-ప్రపంచాన్ని సమూలంగా మార్చగలిగే ఆయుధం ఒక్కటే విద్య
-ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 5, (మనం న్యూస్ ):** ప్రపంచాన్ని సమూలంగా మార్చగలిగే ఆయుధం విద్య ఒక్కటే అని మొలకచర్ల ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వెంకట్రామ్ అన్నారు. మంగళవారం నాడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని మొలక చర్ల గ్రామపంచాయతీ లోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు ప్రదానోపాధ్యాయులు వి. వెంకట్రామ్ శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితం పూల పాన్పుపై ఉన్నంత ఈజీగా ఉండదని, తన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరుతమ జీవితంను క్రమశిక్షణ చిత్తశుద్ధితో కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చునని అన్నారు. దీనికి మన సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శం గా తీసుకోవాలని కోరినారు. ఉపాధ్యాయులు ఒక దీపం లాంటివారని తను తనలో చమురు ఉన్నంతవరకు వెలుగుతూ తన వెలుగులతో పదిమందికి ప్రకాశవంతంగా ఎదగాలని కోరుకుంటారని తెలిపారు. విజ్ఞానం ఏ ఒక్కరి సొంతం కాదని, కష్టపడి చదివి క్రమశిక్షణతో మెలిగి చిత్తశుద్ధితో కృషి చేస్తే తను అనుకున్న విజయం తప్పకుండా తన సార్థకం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవవేడ ుకలను విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల నడుమ ఘనంగా నిర్వహించు కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం గోపి, రమాదేవి, విజయలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, కృష్ణయ్య, వీరేష్, ఏసు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**వలిగొండ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** వలిగొండ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహిoచారు. గురువుల గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులకు గురువు యొక్క ప్రాధాన్యం గురించి వారి విశిష్టత గురించి పాఠశాల ప్రిన్సిపల్ జి రాము వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల చేత ఆట, పాటలను నిర్వహించారు. సాయంత్రం ఉపాధ్యాయులందరినీ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కనకదుర్గ, రమేష్, వెంకటేష్, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, మహేందర్, ఐలయ్య, లింగస్వామి పాల్గొని విద్యార్థుల భవిష్యత్తుకు కావలసిన మార్గదర్శకం చేశారు.

## సేంద్రియ సాగుతో నాణ్యమైన దిగుబడి..!

- దళారీల ప్రమేయం లేకుండా పంట ఉత్పత్తుల విక్రయాలు..!
- పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి ఐసీఏఆర్ అవార్డు..!
- కంపెనీ డైరెక్టర్ సోమా పవన్ కుమార్..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 05 (మనం న్యూస్) :** సేంద్రీయ సాగుతో నాణ్యమైన దిగుబడి సాధించి పంట ఉత్పత్తులను మార్కెట్ లో రైతులే నేరుగా విక్రయించేల చర్యలు చేపట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిన నేపథ్యంలో పెద్దవూర రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ను ఐ సీ ఏ ఆర్( ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ) ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిందని కంపెనీ డైరెక్టర్ సోమా పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నారం) 48వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈనెల 1న హైదరాబాదులో ఐసీఏఆర్ జనరల్ ఎడ్యుకేషన్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జేసీ కత్వాలు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు చెప్పారు. నాబార్డ్ సంస్థ గత మూడేళ్ళుగా తమ రైతు ఉత్పత్తిదారుల సహకారంతో రైతులకు అన్ని రకాల శిక్షణ ఇచ్చి , కీలక ఉత్పత్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా తాము పండించిన పంటలను అమ్ముకునే విధంగా ప్రోత్సహించడం వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడికి సహకారం అందించడమే తమ కంపెనీ లక్ష్య మన్నారు. పవన్ కుమార్ కు అవార్డు రావడం పట్ల డీడీఎం లు వినయ్ కుమార్, సత్యనారాయణ చైర్మన్ సోమ కృష్ణమూర్తి, నంద్యాల శేఖర్ రెడ్డి అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**-మనం మోత్కూర్ :** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొత్తపెల్లి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగు సోమయ్య 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో



ఎలుగు యాదయ్య, ఎలుగు గంగ మల్లు, బండి వెంకటేష్, ఎస్.కెట సాజిద్, గణగాని యాదగిరి, అంజిరెడ్డి, మచ్చగిరి, మామిడి వెంకటేష్, మంద్రి సూరి, రజ్జు, యాకుబ్, పాల్గొన్నారు

## గూడూరు ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



**బీబీనగర్: సెప్టెంబర్05, (మనం న్యూస్):** మండలంలోని ముగ్దంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు యంజాల సురేష్(36) మంగళవారం ఆకస్మికంగా మృతిచెందాడు. దీంతో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి సురేష్ మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తన వంతు సహాయంగా రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. తన ఫౌండేషన్ ద్వారా తమ కుటుంబానికి ఎల్లవేలలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, పకీరు రాజెందర్ రెడ్డి, నర్సింగరావు, పాదం వినయ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- కుల వృత్తుల వారి సమావేశంలో తెలియజేసిన కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



**చిట్యాల, సెప్టెంబర్ 5(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని 07-9-2023 గురువారం రోజున బోనాల పండుగను మరియు ఉట్ల (గోకుల అష్టమి ) పండుగల గురించి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కుల వృత్తుల వారితోటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో సుఖ సంతోషాలతో , శాంతియుతంగా, జరుపుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు, పట్టణ ప్రముఖులు, కుల వృత్తుల వారు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** భువనగిరి మండలం అనాజిపురం గ్రామ పరిధిలోనీ దివ్య బాల విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా మారి తోటి స్నేహితులకు పాఠాలు చక్కగా బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రథమ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు ఫాదర్ కాటరాజులు, కరస్పాండెంట్ చెన్నప్ప, ప్రిన్సిపల్ హరికృష్ణ ఉపాధ్యాయులు నరేష్, శ్రీను, ప్రభాకర్, కుమార్, శౌరి, సుందరి, మోక్ష , అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**మాడుగులపల్లి సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండలం కుక్కడం %ప్రా.పా.ఎ.ఔ% స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగింది. ప్రధమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయులు అతనికి ఇష్టమైనవారు, పాఠశాల రోజులు అయినా లేదా కళాశాల రోజులలో అయినా. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య విలువైన సంబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు, ఉపాధ్యాయులను గౌరవించేలా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఉపాధ్యాయుల దినోత్సవం భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మొదటిసారిగా 1962లో జరుపుకున్నారు. సెప్టెంబర్ 5 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరుపుకున్నారు. అతను స్వతంత్ర భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి.



ఉపాధ్యాయుల దినోత్సవం ఉపాధ్యాయుడిగా ఉండటం అనేది ఇతర వృత్తితో సమానంగా ప్రేమ మరియు గౌరవానికి అర్హమైన గొప్ప వృత్తి అని చెప్పడంలో సందేహం లేదు. భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అతను భారతదేశ మాజీ రాష్ట్రపతి, పండితుడు, తత్వవేత్త మరియు భారతరత్న గ్రహీత. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు గౌరవం మరియు నివాళు లర్పించి . కొన్ని పాఠశాలల్లో సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. మన దేశంలోని ప్రకాశవంతంగా ఉన్న వ్యక్తులకు మార్గనిర్దేశం చేయడం మరియు విద్యావంతులను చేయడం ద్వారా దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పోషించే పాత్రను గుర్తుచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని ఉన్నారు.

## గుడిపాటిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, సెప్టెంబర్ 5(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఇటీవల గుడిపాటి లక్ష్మీ నర్సింహా తండ్రి గుడిపాటి ముత్యాలు మరణించడంతో మంగళవారం వారి నివాసంకి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహా ని మరియు వారి కుటుంబ సభ్యులను పరమశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు,చిట్యాల టౌన్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ పొన్నం లక్ష్మయ్య, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్షం రెడ్డి, చిట్యాల మండల గ్రంధాలయం చైర్మన్ నర్సింహ, ఎలికట్ట గ్రామ మాజీ 6వ వార్డ్ నెంబర్ కొండ ఎల్లయ్య, గుడిపాటి రాము, నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నల్గొండ - సెప్టెంబర్5 ( మనం న్యూస్ ) :**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ పరిధిలో ఉన్న చర్లపల్లిలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు వారి కి విద్యాబోధన చెప్పిన టీచర్స్ ని శాలువ, పుష్ప గుచ్చాలతో సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ విద్యాసం స్థల జోనల్ ఇంచార్జి డి.శ్రీనివాస్రెడ్డి, ప్రిన్సిపాళ్లు అరుణ్ కుమార్, కమలాకర్, రాజశేఖర్ రెడ్డి, ఏజడ్ఐ సతీష్ రెడ్డి, ఏఓ సరితా రెడ్డి, ఉపాధ్యా యులు, పాల్గొన్నారు.

## పెండింగ్ జరిమానాలను చెల్లించండి



**చిట్యాల :** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారుల యొక్క డ్రంకన్ డ్రైవ్ కేసులను, వ్యక్తులపై ఉన్న పెట్టి కేస్లను , నో మాస్క్ కేసులకు జరిమానాలతో మాత్రమే పూర్తి చేయబడునని చిట్యాల ఎస్ఐ రవి మంగళవారం పేర్కొన్నారు. పై కేసు లు కలిగి ఉన్న వాహనదారులు, వ్యక్తు లు మరిన్ని వివరాలకు చిట్యాల కోర్టు కానిస్టేబుల్ ను సెల్ ఫోన్ నెంబర్ 8247731799లో సంప్రదిం చాలని ఆయన సూచించారు. ఈ అవకాశం ఈ నెల 09 తేదీ వరకు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.

## తన గురువు పద్మారెడ్డిని సన్మానించిన అతహర్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు గురువుల దినోత్సవం సందర్భంగా తనకు చిన్నతనంలో స్వగ్రామం ఎం తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాల లో చదువు చెప్పి ప్రస్తుతం మొరిపిరాల పాఠశాలలో బోదిస్తున్న అభిమాన గురువు యాస పద్మారెడ్డి సార్ ని వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు అతహర్ పూలమాల చేసి షాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ తనకు సార్ చెప్పిన పాఠాలు జ్ఞానం రూపంలో నేటికి పదిలంగా ఉన్నాయని, నాలాంటి ఎంతోమంది కి విద్యా బుద్దులు నేర్పిన సార్ ని ఎప్పటికి మరువలేనని అన్నారు. ప్రతీ ఒక్కరూ గురువులను గౌరవించాలని వారు లేకుంటే జ్ఞానం అనేది శూన్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు పరిశీలించిన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల,సెప్టెంబర్ 05(మనం న్యూస్):** చిట్యాల,రామన్నపేట మండలాలకు సాగునీటి అందించే ధర్మారెడ్డి పల్లి కాలువ ఆదునీకరణ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసి సాగునీటి అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.ఇన్నాళ్లు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కాల్వ ఆధునీకరణ పనులు ముందుకు సాగలేదని ఆయన పేర్కొన్నారు.నూతన ప్రతిపాదనలతో పాటు మరో కాంట్రాక్టర్కు కాల్వ ఆధునికరణ నిర్మాణ పనులను అప్పగించి వేగవంతంగా పనులను పూర్తి చేయించనున్నట్లు ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోకారం గ్రామ శివారులోని ధర్మారెడ్డి పల్లి కాలువను మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో కాలువలోకి వర్షపు నీరు వస్తుందందున వెంటనే సంబంధిత ఐబి శాఖ అధికారులు కాలువలో పేరుకుపోయిన చెత్తను గుర్రపుటే కాకును తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## ఆరోగ్య బీమా కల్పించాలని భవన నిర్మాణ కార్మికుల ధర్నా



**చిట్యాల, సెప్టెంబర్ 5(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నుండి సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు సమ్మె నిమిత్తం హైదరాబాదులోని టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనం ( తెలంగాణ ప్రభుత్వ కార్మిక కమిషనర్ వారి కార్యాలయం) ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం భవన కార్మికులకు ఉచిత ఆరోగ్య భీమాను కల్పిస్తూ, భవన కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాళ్ల వెళ్ళాంల గ్రామం నుండి జోగు సురేష్, నక్క యాదగిరి, పందుల శ్రీను, షేక్ సయ్యద్, జోగు నాగేష్,నల్లబెల్లి లింగస్వామి, దొడ్డి యాదయ్య, జోగు నరసింహ, పందుల అంజి, షేక్ మహిముద్, నల్లవెల్లి రమేష్, దొడ్డి మురళి, జోగు రమేష్, ఏరుకొండ లక్ష్మీనారాయణ, దొడ్డి సైదులు, నల్లవెల్లి ముత్తయ్య, కట్ట ఉషయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**మోత్కూర్, సెప్టెంబర్ 05(మనం న్యూస్):** తమ వద్ద విద్యాబుద్ధులు నేర్చిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగితే తల్లిదండ్రులతో పాటు మొదట సంతోషించేది గురువులేనని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ముడి సరుకులు అయితే వారిని తరగతి గదుల్లో చక్కని పనిముట్లుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయుల పట్ల విధేయతలతో ఉంటే ఉన్నత లక్ష్యాలు చేదించడం సులభతరం అవుతుందన్నారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కడారు నరసింహారెడ్డి లెక్చరర్లు, ఏం మల్లికార్జున్ విజయలక్ష్మి భాగ్యలక్ష్మి హరికృష్ణ వై నర్సిరెడ్డి పురుషోత్తం రెడ్డి సిహెచ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి ఎల్వోసి చెక్కు 10 లక్షల అందజేత



**మాడుగులపల్లి సెప్టెంబరు 5 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం ఇస్కబాయగూడెం గ్రామానికి చెందిన వెంకటమ్మ అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు . విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య మరియు రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి స్థానిక నాయకులు కలిసి ఎమ్మెల్యే భాస్కరరావు కు తెలియపరచగా బాధిత కుటుంబానికి సీఎం సహాయనిది ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. వెంకటమ్మ ఆరోగ్య రీత్యా ఖర్చులకు హాస్పిటల్ బిల్లు పది లక్షల రూపాయలని మంగళవారం రోజు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి ఎల్ఓసి రూపంగా అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్ కు మరియు స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రావుకు మండల స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నల్గొండలో విద్యార్థినిల ఆత్మహత్యాయత్నం

## - విషయంగానే వారి పరిస్థితి



**నల్గొండ సెప్టెంబర్ 5 (మనం న్యూస్ ):** జిల్లా కేంద్రమైన నల్గొండలో ఇద్దరు విద్యార్థినిలు గడ్డి మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి మంగళవారం పాల్పడ్డారు . పోలీసులు తెలిపిన వివరాలను ప్రకారం నార్కపల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన మనీషా, నక్కలపల్లి గ్రామానికి చెందిన శివానిలు నల్గొండ లోని ప్రభుత్వ మహిళా కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నారు. వీరు పట్టణంలోని బీసీ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. ఇంటర్మీడియట్ నుండి వీరు స్నేహితులుగా ఉన్నారు. 20 రోజుల క్రితం ఇంటికి వెళ్తున్నామని చెప్పి వెళ్లిన వీరు మంగళవారం ఉదయం నల్లగొండకు వచ్చారు. కాలేజీ కీ కానీ ల్యాబ్ కు గాని వెళ్లకుండా ఎన్జి కళాశాల వెనుక గల రాజీవ్ పార్కు వెళ్లి గడ్డి మందును తాగి కింద పడిపోయారు. గమనించిన తోటి స్నేహితులు వారిని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు వారి పరిస్థితి విషమంగానే ఉందని అన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ నాగరాజు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇంస్టాగ్రామ్ లో వారిని ఎవరో బెదిరించడం వల్ల వారు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ (హైదరాబాద్) బ్యాగ్స్ మరియు స్టేషనరీ అందజేత

**చింతపల్లి సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంగళవారం పాఠ్య పుస్తకాలు వస్తు సామాగ్రి అందించారు.యూత్ ఫర్ సేవ వాలంటీర్ శివర్ల రమేష్ మాట్లాడుతూ తల్లి, తండ్రి లేని పిల్లలు మరియు పేద పిల్లలకు చదువుకోవడానికి ఇబ్బందులకు గురై నిరక్షరాశు లుగా ఉండి పోవద్దని చదువు భారంగా వాళ్ళు భావించకూడదని, విద్య మరియు ఆరోగ్యం, పర్యావరణం, జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా దేశంలో 21 రాష్ట్రాలలో యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, పేద పిల్లలను అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ అండగా ఉండే విధంగా యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తూ ఉందని వారన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు పేద విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులుగా రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు యూత్ ఫర్ సేవ వాలంటీర్స్ శివర్ల రమేష్ గారు, గ్రామ పెద్దలు, బొడ్డు మహేష్,, సోమరాజు



ప్రదీప్,, గజ్జె అభినవ్,వినోద్ ,,గడ్డి సైదులు, శివర్ల నగేష్ ,, మొగలమోని మల్లేష్,, కుందేళ్ళ శ్రీశైలం ,,వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం మేరీ మాటి - మేర దేశ్ కార్యక్రమం లో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. .అందులో భాగంగా పద్మశ్రీ చింతకింది మల్లేశం, దేశ రక్షణ ఆర్మీ ఫ్యామిలీ రామ్ చందర్, జన సంఘ్ నేత ప్రతాపరెడ్డి, మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ పోరెడ్డి ప్రసాద్ ఇళ్ల వద్ద ఇలా ప్రతి ఇంటింటికి వెళ్లి మట్టి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, ఐడియా శ్రీనివాస్ కార్యక్రమం కన్వీనర్లు పస్తం ఆంజనేయులు, పగడాల శ్రీనివాస్, పూర్తి ప్రచార కార్యదర్శి పులి శ్రవణ్ కుమార్, ఎలక్షన్ కోఆర్డినేటర్ బందెల సుభాష్, ప్రధాన కార్యదర్శి పులి పలుపుల మహేష్, కటకం నందం, మంత్రి భాస్కర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకింది కీర్తి, పబ్బోజు వనజ తదితరులు పాల్గొన్నారు.

## టోబాకో ఫ్రీ విద్యా సంస్థగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 5, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను టోబాకో ఫ్రీ విద్యా సంస్థగా ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో అధికారులు ప్ర క టిం చి నా రు. మంగళవారం నాడు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న%శీ%దు పొగాకు ఉత్పత్తుల వాడకము - కలిగే అనర్థల గురించి అవగాహనా కార్యక్రమంను నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడవిదేవులపల్లి వైద్యాధికారి %ణతీ% నిపున్ అర్ధర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాహిద్ పటేల్, హెల్త్ ఏడ్యుకేటర్ సత్యనారాయణ రెడ్డి మరియు %గ్లాను% అడవిదేవులపల్లి హెడ్ మాస్టర్ అబ్బాస్ అలీ మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొని పొగాకు ఉత్పత్తుల వాడకము - కలిగే అనర్థల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించి సూచనలు మరియు తీర్మాణాలు చేశారు. 1) పాఠశాల చుట్టుపట్ల 100 గజములు పరిధిలో ఎటువంటి పొగాకు మరియు దాని ఉత్పత్తులు అనగా సిగరెట్టు, బీడీ, గుట్కా, ఖైని లాంటి పదార్థాలు విక్రయించే కేంద్రాలు లేకుండా వాటిని నిషేదించాలి

2) పాఠశాల ఆవరణలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులు వినియోగించకూడదు

3) పాఠశాల ఎంట్రన్స్ లో లిటాభాకో ఫ్రీ జోన్లి అనే బోర్డు ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు

4) పాఠశాల లో పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థలు - నష్టాలు తెలియ జేసే పోస్టర్స్



ఏర్పాటుచేయుటకు నిర్ణయించారు. పైన తెలిపిన అంశాలను తీర్మానం లో పేర్కొన్నారు.

అనంతరం వైద్యదికారి %ణతీ% నిపున్ అర్ధర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు వాడటం వలన గుండె, లివర్ మరియు ఊపిరి తి త్తులు అనారోగ్యానికి గురి అవుతాయని అనేక రకాల కాన్సర్ వ్యాధులు వస్తాయని తెలిపారు.తదతానంతరం ఆరోగ్య విద్య అధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పొగాకు మరియు దాని ఉత్పత్తులలో అనేక హానికర మైన కెమికల్స్ ఉంటాయని ముఖ్యంగా హైడ్రోజెన్ సాయనైడ్, కార్బన్ మోనా కసైడ్, తారు చాలా అపాయ కరమైనవి అని పొగత్రాగడం వలన ఆవ్యక్తి తో పాటు అతనికి సన్నిహితంగా ఉండి అతడు వదిలిన పొగ పీల్చిన వారు కూడా అనారోగ్యానికి గురి అయి వ్యాధుల బారిన పడతారని తెలిపారు. పబ్లిక్ ప్లేస్ లలో అనగా బస్టాండ్, మార్కెట్, ప్రార్థన మందిరాలు, హాస్పటల్, స్కూల్స్ సినిమా హాల్ మరియు ఇతర జన సమూహాలు ఉన్న చోట పొగత్రాటం చట్ట రీత్య నేరమని జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది మౌనిక, బేబీ, జానకమ్మ ఆశా కార్యకర్తలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యలపై వినతిపత్రం



**దామరచర్ల, సెప్టెంబర్ 5 ( మనం న్యూస్ ) :** ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమస్యల పైన సిఐటి ఆధ్వర్యంలో దామచర్ల పి హెచ్ మెడికల్ ఆఫీసర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి మరియు ప్రజాసంఘాల నాయకులు వినోద్ పాపానాయుడు గారు అదేవిధంగా ఆశా కార్యకర్తలు జయమ్మ పద్మ శ్రీదేవి 11 ఉద్యమాలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది మరియు ముఖ్యంగా ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల చలో హైదరాబాద్ 11 వ తారీఖున కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు ప్రధానమైనటువంటి డిమాండ్లు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఆశాలను పర్మినెంట్ చేయాలని ఆరోగ్య బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా వారికి ఇస్తున్నటువంటి రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలని నాణ్యమైన శారీస్ ను అందజేయాలని స్కూటర్ మీ బాక్సులు ఆశాల తోటి తెప్పించకూడదని ఇంకా అనేక రకాల సమస్యల గురించి పరిష్కరించాలని చెప్పి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం



**చిట్యాల,సెప్టెంబర్ 05 (మనం న్యూస్ ):** చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులు మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను పొందారు. మండలంలోని వనిపాకల జడ్పీహెచ్ఎస్ లో బయోసైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాపోలు శ్రీనివాస్, నేరడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బండ విజయకుమార్, నేరడ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దాసరి శ్రీరాములు, హిందీ ఉపాధ్యాయురాలుగ పనిచేస్తున్న అఫ్రోజ్ బేగం, ఉరుమడ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బొప్పని యాదయ్య, చిన్నకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కసిరెడ్డి శోభా రాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై నల్గొండలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను పొందారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన ఉపాధ్యాయులను పిఆర్టియు టీఎస్, యుటిఎఫ్, జిటిఏ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**-మనం మోత్కూర్ :** హరితహారం కార్యక్రమ ంలో భాగంగా మోత్కూరు పురపాలక సంఘ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘూరెడ్డి.మొక్కలు నాటరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కకరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాంరెడ్డి మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, జే.నాగరాజు పాల్గొన్నారు.